
# కానుక

శ్రీమతి జయలక్ష్మి



"ఆఫీసరుగారి భార్యని మీ హోదాకి తగినట్టుగా వుండవద్దూ ?"

అద్దంలో అందాన్ని చూసుకుంటూ గంటన్నరనుండీ అతి కష్టపడి చేసుకున్న అలంకరణకి తుది మెరుగులు దిద్దుతూ అంది చంద్రిక. ఆ పెదవి విరుపులో నిర్లక్ష్యం కళ్ళలో దాగి వున్న అహంకారం గమనిస్తూ ప్రక్కనే నిలబడ్డాడు సారథి.

మరోసారి లైట్‌గా పౌడర్ అద్దుకుని ముడిసరిగ్గా కుదిరిందో లేదోనని వెను దిరిగి పెద్దఅద్దం ప్రతిబింబాన్ని చిన్న అద్దంలో చూసుకుంటున్న భార్య ఓపికకి ఆశ్చర్యపోతూ విసుగ్గా చేతి గడియారం చూసుకున్నాడు

"ఆఫీసరుగారి హోదా నే నువ్వు మించిపోయావు చంద్రా నీ స్టేటస్ ముందు నేనూ నాఉద్యోగం చాలాచిన్న విగా కనబడుతున్నాయి నువ్వు అర గంటక్రితం మడతవిప్పి కట్టినకొత్త పట్టుచీర నీమెడలో కొత్తగా వెలసిన మూడువేల రూపాయల నెక్లెస్‌ఇవన్నీ నెలకి ఐదువందలు మాత్రమే సంపా దించకలిగిన నా బోటి వాడి భార్యకి అందుబాటులో వుండేవేనా?" టేబుల్ మీదవున్న ప్రెజెంటేషన్ ప్యాకెట్ అటూ ఇటూ కదుపుతూ తెచ్చి పెట్టు కున్న చిరునవ్వుతో భార్య ముఖంలోకి చూశాడు.

తీర్చిదిద్దిన కను బొమలు అసహ నంగా కదిలాయి. కనురెప్పల మీద మాత్రమే దిద్దినకాటుక కన్నులు చిరా కుగా చూశాయి. కనిపించీ కనిపించ నంత లేతగావేసిన లిప్‌స్టిక్ పెదవుల మీద చిరునవ్వు కరిగిపోయింది. షాల్ చేతిమీద వేసుకుని వేనిటీబాగ్ ఊపుతుంటూ మౌనంగా కదిలింది.

తమస్నేహ బృందంలో చివరి పెళ్ళియిది. మూడేళ్ళక్రితం విడిపో యిన స్నేహితులంతా వస్తున్నారు. ఢిల్లీనుండి ప్రత్యేకంగా ఈపెళ్లికోసం స్నేహితు రాళ్ళందరినీ కలుసుకుని 'ఎంజాయ్'చేయాలనీ లతారావు ఈఉద యమే'ఖైఎయిర్' వస్తున్నానని లెటర్ వ్రాసింది సుధ వచ్చేనెలలో స్టేట్స్‌కి వెళుతోంది ఒక్కపద్మిని తప్పఅం దరూ మంచి పొజీషన్‌లో వున్నవాళ్ళే. పైగా లక్షాధికార్ల యింట్లోపెళ్ళి అంద రిలో అడంబరంగా వెళ్ళాలను కోవ టంతప్పా? మరీ సత్తెకాలపు మాటలు చెబుతాడు సారథి లోలోపల చిరాకు పడుతూనే టాక్సీలో కూర్చుంది

ప్రక్కింంటావిడ పిట్టగోడమీద నుండి తదేకంగా తననేచూస్తూ నిల బడటం ఆవిడ కళ్ళు అసూయతో చిన్నవి కావటం గమనించి తృప్తిగా గర్వంగా నవ్వుకుంది.

◆ ◆ ◆

"ఏవండీ" అందరిమెప్పు సంపా దించిన తన అందాన్ని అలంకరణని మరోసారి తృప్తిగాగర్వంగా నిండీరా చూసుకుంటున్న చంద్రిక బంగారుగా పిలిచింది.

"ఏమిటండీ" తాపీగా రగ్గుకప్పు కొని పడుకుంటూ చిలిపిగా అడిగాడు సారథి.

"నెక్లెస్...లేదండీ" బోసిగా వున్న మెడ తడుముకుంటూ భయం భయంగా దిగులుగా ఏడుపు గొంతుతో అంది.

"పోయిందా?"కప్పుకున్న రగ్గు తోసిపారేసి హడావుడిగా లేచికూర్చు న్నాడు.

యిద్దరూకలిపి బెడ్‌రూంలో వరం డాలోఅంత వెదికారు. ఎక్కడాలేదు.



జ్యోతి

"దారిలో ఎక్కడో పడిపోయి వుంటుంది" గబగబా డ్రెస్ చేసుకుంటూ అన్నాడు సారధి అతని ముఖంలోకి చూడటానికి మరో మాట అనటానికి ధైర్యం చాలలేదు చంద్రికకి.

మరోసారి యిల్లంతా వెదికి కాళ్ళూ చేతులూ ఆడక బెంగగా కుర్చీలో వాలిపోయింది. కొత్త పట్టుచీర గరగర మంటోంది. ముడిలో మల్లెమొగ్గలు పూర్తిగా విచ్చుకొని విరగబడి నవ్వుతున్నాయి క్రింద పెదవిని పంటితో అదిమిపట్టి ఏడుపును బిగబట్టి కూర్చుంది.

ఎంత తెలివి తక్కువ పని చేసింది తను? ఎరువుసొమ్ము బరువుచేటు అని సారధి ఎగతాళి చేస్తూ వాదిస్తున్నా వినిపించుకోలేదు. సారధి పెదనాన్నగారి కూతురు కమల కొత్తగా కొన్న నెక్లెస్ ఈ స్నేహితురాలి పెళ్ళి కోసమని బట్టలకొట్టులో ఖాతా వ్రాసి మరీ కొన్న లేటెస్ట్ డిజైను రెండువందల రూపాయల పట్టుచీరకి మేచ్ అవుతుందని మోజుపడి తెచ్చుకుంది.

అసలే వాళ్ళత్తగారు అదో తరహా మనిషి. కమల వదిన ఎంత మంచిదైనా మూడువేల రూపాయల సొమ్ము రేపు వదినకి ముఖం చూపించట ఎలా? కందిరీగల్లాంటి ఆలోచనలు, భయాలు చుట్టుముట్టాయి.

పెళ్ళి పందిరిలో మహారాణీలా హుందాగా గర్వంగా తిరిగింది. ఎందరెందరో తనమీదనుండి చూపులు మరలించుకోలేక పోయారు. ఆ కొద్దిసేపు మురిసిపోయిన భాగ్యానికి మూడు వేలు కట్టితీరాలి!

చెంపల మీదుగా ఒక్కొక్క కన్నీటి బిందువు జారి కొత్త పట్టు చీరలో యింకి పోతున్నాయి. యింటి నిండా వెలుగుతున్న ట్యూబు లైట్లు తీయాలన్న ధ్యాస అయినా లేకుండా అక్కడే కూర్చుండి పోయింది.

చలిగాలికి వణికిపోతూ బయట నుండి వచ్చి తలుపులు గడియ వేస్తున్న భర్త వేపు ఆ నీళ్ల మధ్య నలిగిపోతూ కనురెప్పలెత్తి చూసింది.

---

● కోర్టులో లాయరు సాక్షిని క్రాస్ పరీక్ష చేస్తున్నాడు.

లాయరు : నీవు ఖూనీ జరిగిన చోటికి ఫర్లాంగు దూరాన ఉన్నానంటున్నావ్, నీవు పగలు ఎంత దూరం స్పష్టంగా చూడగలవు ?

సాక్షి : అదేమిటండీ! నేను ప్రొద్దుట లేవగానే సూర్యున్ని చూస్తాను. సూర్యుడు మనకు తొమ్మిదికోట్ల మైళ్ళ దూరాన ఉన్నాడని చెపుతారు మరి.




INTERPUB/GP 17A TEL

అతను మౌనంగా బెడ్ రూంలోకి వెళ్ళిపోయాడు అంతలో పాప నిద్రలో కెవ్వుమంది. ఏ మూలో ధవ్వంతగా మిగిలిన ఆశ కూడా కరిగిపోవటంతో స్థాణువులా వుండిపోయింది.

అయిదు వందలు వస్తున్నా నెలాఖరికి అయిదు రూపాయ లయినా మిగలవు. పాత బాకీ బట్టలకొట్టులో అలావుండగా మళ్ళీ ఈ చీర జాకెట్ కాతా ప్రారంభించింది. ఇన్‌స్టాల్‌మెంట్స్ కడుతూమధ్యలో తెచ్చిన స్టీల్ అల్మైరాకి యింకా నాలుగునెలలు కట్టాలి. పోయినవారం తెచ్చిన సోఫా సెట్‌కి యింకా యివ్వవలసిన సగం ఫస్టుకి యిస్తానంది. స్టీల్ సామాను కొట్లో స్టీల్ బాయిలరు స్టీల్ డబ్బాలు తెచ్చినబాపతు ప్రతి నెలా ఇన్‌స్టాల్‌మెంట్స్ కట్టవలసిందే. జనరల్ స్టోర్స్‌లో ఫస్టుకి ఇవ్వవచ్చులే అన్నధీమాతో చేసినఅప్పు తీర్చాలి. వున్నవి చాలవన్నట్టు కొత్తగా ఎలక్ట్రిక్ కుట్టు మిషన్‌కి ఇన్‌స్టాల్‌మెంట్ మొదలు పెట్టింది. ఏం చేయాలి యివన్నీ? ఎలాకట్టాలి?

యిందులో కొన్ని ఇన్‌స్టాల్‌మెంట్స్ తను కడుతున్నట్టు మాట వరుసకయినా సారధితో చెప్పలేదు. చేతులో డబ్బుంటే కొనుక్కోవచ్చులే యిప్పుడెందు కివన్నీ అనవసరంగా అనివిసుక్కుంటాడని. తీరాతను కొనివేశాక ఏమీ అనలేదన్న ధైర్యంతో యిష్టంవచ్చినట్టు ఖర్చు పెట్టేసింది యిన్నాళ్ళూ.

ఆదాయానికి మించిన ఖర్చులు చేయవదని, అంతస్తుకి మించిన ఆడంబరాలకి పోవద్దని సారధి ఎప్పుడూ చెబుతూనే వున్నాడు. అయినా శనిగాడు నెత్తి నెక్కి కూర్చుంటే ఎలా వింటుంది?

లోపల పడుకున్న పనిపిల్ల నిద్రలో ఏమిటో కలవరిస్తోంది. బెడ్ రూంలో ఏడుస్తున్న పాపని సముదాయించి నిద్రబుచ్చు తున్నాడు సారధి.

హఠాత్తుగా, తను ఒంటరి దాన్నయినట్టు ఆ వ్వులాళ్ళందరితోపాటు సారధి కూడాచేరి తనని చూసి నవ్వుతూ హేళన చేస్తున్నట్టు నిందిస్తున్నట్టు అనిపించింది, రెండు చేతులతో ముఖం కప్పేసుకుంది.

బోలెడు కట్నంతో కుదిరిన సంబంధం కాదని పెద్దవాళ్ళ నెదిరించి కోరి చంద్రికని చేసుకున్నాడు సారధి. దానితో ఆయింటి కాకియినా ఈఇంటిమీద వాలదు. చంద్రిక పుట్టింటివారిది అతి సామాన్యమైన మధ్యతరగతి కుటుంబం కన్నవారింటికి వెళ్ళేటప్పుడు చంద్రిక తనే ఏమయినా తీసుకొనివెళ్ళి తమ్ముళ్ళకి చెల్లాయిలకి పెడుతూ వుంటుంది.

ఎవరినీ అడిగే అవకాశంలేదు. బ్యాంక్‌లో పొరపాటున ఎప్పుడో వేసిన అరవైలో యాభై తీసి స్నేహితురాలికి కానుక కొని యిచ్చింది. ఉన్నపాటున మూడువేల రూపాయలు సర్దగల ఆత్మీయులైన బంధువులు కానీ తాహతుకల స్నేహితులు కానీలేరు.

యిప్పుడెలా—? ప్రశ్నల, వేడితో సమాధానం దొరకని సమస్యతో తలబ్రద్దలై పోతున్నట్టనిపించింది చంద్రికకి.


చల్లనిస్పర్శకి ఉలిక్కి పడింది. "చంద్రా, లే. పడుకుందాం" సారధి చాలా మామూలుగా పలకరించాడు.


తనని కోప్పడతాడని, సాధిస్తాడని లోలోపల బెదురుతున్న చంద్రిక భర్త మంచితనాన్ని భరించలేనట్టు రెండుచేతులలో ముఖందాచుకొని బావురుమంది. ఓదార్పుగా దగ్గరకి తీసుకొన్న అతని గుండెల్లో ఒదిగిపోతూ తనమనస్సులో గడ్డకట్టుకొని పోయినదుఃఖం కరిగిపోయే వరకూ ఏడుస్తూనే వుంది

* * *

"గుడ్డిలోమెల్ల. వాళ్ళ అత్తగారు రాత్రే కూతురు దగ్గరకి వెళ్ళిందిట నెలవరకూ రాకపోవచ్చు. కనుక వీలైనంత త్వరలో సర్దేయాలి అక్కయ్యకి చివాట్లు పడకుండా. యింకానయం మాఅక్కయ్యకనుక వినిబాధపడి ఊరుకుంది. అదే యింకొకరయితే ఎమయ్యేదో!" అన్నాడు సారధి తేలికగా నిట్టూరుస్తూ.

రాకపోకలు లేకపోయినా అత్తగారికి ఈసంగతి తెలిస్తే ఎంతగా గోలన






చేస్తారు? అమ్మానాన్నకి చెబితే చివాట్లు పెడతారేకానీ ప్రయోజనం ఉండదు. ఎవరువిన్నా తననే కోప్పడతారు. మరెవరికీ తెలియకుండా ఎలాగయినా సరే తంటాలుపడి తామే కూడబెట్టాలి.

నెలరోజులంటే ఎంతలో తిరిగి వస్తాయి? మూడు వేలంటే మాటలా— దిగులుగా తనచేతికున్న జతబంగారు గాజులు మెడలో గొలుసు తీయబోయింది.

"అవి అమ్మితే మాత్రం ఎంత వస్తుంది? మిగిలింది అప్పు ఎవరిస్తారు? ఎలాగో తంటాలుపడదాంలే. వుండనీ. యింట్లో అనవసరం ఖర్చులు తగ్గించు. జాగ్రత్తగా వాడుకుందాం" అన్నాడు సారధి నిదానంగా.

ఆక్షణంలో భగవంతుడే సారధి రూపంలో ప్రత్యక్షమైనట్టు అనిపించింది చంద్రికకి. అలాంటి భర్తదొరికినందుకు మొదటి సారిగా దేవుడికి కృతజ్ఞతలు తెలుపుకుంది: అదేయింకొకరైతే ఎంతగొడవ చేసేవారో! తలచుకుంటేనే వణుకు పుట్టింది. నేను నెక్లెస్ తీసుకొని రావద్దంటే కూడా తెచ్చావు. నాకు తెలియదు కట్టుకుంటావో మానుకుంటావో అంటే తన గతి ఏమయ్యేది? నీ మూలాన నాకు చావు వచ్చి పడిందని విసుక్కుంటే తనెలా వుండేదో! సానుభూతి చూపిస్తూ ఎలాగో చూద్దాంలే అని సారధి అనటంతో కొండంత బలం వచ్చింది చంద్రికకి.

ఎన్ని అవస్థలు పడయినా సరే ఆ మూడువేల రూపాయల ముడుపు నెల లోగా కమలకి యిచ్చుకోగలిగితే ఆ ఏడుకొండలవాడిని దర్శించుకుంటానని మొక్కుకుంది.

ఆఫీసులోనయినా యిస్తారేమోనని ఆశపడి అడిగితే పెళ్ళి ఖర్చులకి అన్నీ వాడేసుకున్నాను, యింకా ఆ బాకీయే తీరలేదని సమాధానం రావటంతో గుండె దిటవు చేసుకుని పొదుపు ఎలా చేయాలా అన్న ఆలోచనలో పడింది చంద్రిక.

మొదట అన్నీ అవసరమైన ఖర్చులుగానే కనిపించాయి అనవసరంగా ఏదీ తోచలేదు. సారధి సలహా సంప్రదింపులతో మొదట పనిపిల్లని తర్వాత పనిమనిషిని కూడా తొలగించింది. పనిమనిషి చెప్పే తియ్యటి మాటలకి మోసపోయి దాని పొగడలకి పొంగి పోయి ప్రతిరోజూ పెద్దగిన్నెడు అన్నం కూరలూ పనిమనిషికివ్వటం, మూడు పూటలా తినే పనిపిల్ల లేకపోవటంతో యింతకాలం తనెంతగా అనవసరంగా ఖర్చు పెట్టిందో అర్థమవ్వసాగింది.

కూరలమ్మి దగ్గిర ఆఫీసరుగారి భార్య తనుకూడా బేరమాడటం ఏమిటి అనహ్యంగా అనుకునేది యిదివరలో యిప్పుడా పద్ధతి మానేసి చీకటిపడే వేళ పావుగంటుకుని సరదాగ షికారుకి బయలుదేరి దగ్గర్లోనే వున్న మార్కెట్టులో స్వయంగా బేరమాడి కూరలు తెచ్చుకోవటం మొదలు పెట్టింది. అన్ని బట్టలూ డ్రైక్లీనింగ్‌కి వేసే సారధిని అనవసరపు ఖర్చు అని వారించి జాగ్రత్తగా తనే యిస్త్రీ చేయటం నేర్చుకుంది. చాకలిని పూర్తిగా మాన్పించి వేసింది.

ఆఫీసు ప్యూన్ మధ్యలో కొట్టేసే కమీషను, కోమటికొట్టువాడు యిష్టం వచ్చినట్లు ధరలు వేసుకోవటం గమనించి సూపర్ బజారు వెళ్ళి ఒక్కసారే కావలసిన సరుకులన్నీ తెచ్చుకోవటం ప్రారంభించింది. ఒకప్పుడు ఎంతో నామోషీ అనుకునే ఈ పనులన్నీ స్వయంగా చేసుకోవటంతో ఎంతో లాభంతో పాటు నాణ్యమైన సరుకు చూసి తెచ్చుకోవచ్చని కూడా అనుభవ పూర్వకంగా తెలుసుకుంది

ఏమీ తోచక ఎక్కడో మారుమూలనున్న స్నేహితులందరినీ పరామర్శించి వచ్చేది. నగరంలో ఎక్కడ ఎలాంటి ప్రదర్శనలున్నా అన్నిటికీ

---

● "బుద్ధి లేదటయ్యా వచ్చేపోయే ఆడవాళ్ళను అలా ఎగాదిగా చూస్తావు" అన్నాడు రోడ్డుసైడు రోమియోతో.

"గురువాజ్ఞ! పరాయి స్త్రీలను కన్నెత్తి చూడొద్దన్నాడు. పరాయి స్త్రీ అవునా కాదా అని నిర్ధారణ చేసికొనేందుకే అలా చూస్తున్నాను".

తప్పకుండా హాజరయ్యే చంద్రిక తీరిక ఉత్సాహం లేక మహిళామండలికి కూడా వెళ్ళటం మానివేసింది దానితో టాక్సీ ఖర్చులు రిక్షా ఖర్చులు కూడా ఆదా అయ్యాయి. పాలూ . నెయ్యి నీళ్ళలా వాడేది పూర్వం. ఏ పిండి వంటలు చేసినా పూర్తిగా నెయ్యితోనే చేసేది. అలాంటిది అన్నం లో నెయ్యి వేయటానికే సంకోచిస్తూ రెండు బొట్లు వేయటం, ఎక్కువసేపు రేడియో పెట్టినా, రాత్రిపూట ఎక్కువసేపు లైటు వెలిగినా కరెంటుబిల్లు ఎంత వస్తుందో అని భయపడటం మొదలు పెట్టింది.

పనిమనిషి ఉన్నా అమర్చి పెడుతున్నా అన్నం కూడా వండుకోవటానికి బద్ధకిస్తూ పాపని ఎత్తుకోవటానికి పనిపిల్ల వున్నా సముదాయించుకోలేక అవస్థపడే చంద్రిక చకచకా అన్ని పనులు చేసుకోవటం ఎంతో పొదుపుగా వాడటం, ఖర్చు పెట్టేప్రతి పైసకీ అవసరమా అని జాగ్రత్తగా ఆలోచించి చూచి చూచి వాడటం సారధికి ఎంతో ఆశ్చర్యకరంగా కనిపించేది.

ఇంటెడు పనితో సతమతమవుతూ కూడా "ఇంట్లో ఊరికే కూర్చుని ఏం చేయను? యింతా చదువుకుంది గోళ్ళు గిల్లుకుంటూ కూర్చోవటానికా? నేనూ ఉద్యోగం చేస్తాను. మీరు గట్టిగా ప్రయత్నిస్తే దొరకదా ఏమిటి?" అంటూ గోల పెట్టే భార్యని వింతగా చూసేవాడు ఒకప్పుడు ఉద్యోగం చేసే ఆడవాళ్ళమీద మీద చాలా చులకన భావం వుండేది చంద్రికకి

భార్యలో వచ్చిన ఈ మార్పు అతనికి సంతోషాన్ని కలిగించేది. జాలి వేసేది. కొద్దిగా చిక్కిన భార్యనాజూకుగా చురుకుగా కనిపించినా ఆమెలో వున్న దిగులూ భయంతో కళ్ళక్రింద ఏర్పడిన గీతలు చూసి అతను ఎంతో కదిలిపోయేవాడు.

"నీ కింత పని చేయటం అలవాటు లేదు. చంద్రా. ఒక్కసారి యింత మార్పుని నీ శరీరం తట్టుకోలేదేమో" సానుభూతితో అనేవాడు.

"ఫర్వాలేదండీ. యిన్ని రోజులూ ఊరికే కూర్చోలేదూ? ముందు జాగ్రత్త నాకుంటే యింత బాధపడవలసి వచ్చేది కాదు" భర్త మంచితనానికి పొంగిపోతూ కృతజ్ఞతగా అనేది.

రెండు నెలలు గడిచిపోయాయి మూడు వేలు సమకూరలేదు కానీ ఆఫీసరు గారి భార్యననే అహం పూర్తిగా తగ్గిపోయింది చంద్రికకి. నిర్లక్ష్యంగా ఖర్చుపెట్టే ఆమెకి డబ్బు విలువ బాగా తెలిసి వచ్చింది. తన భర్త ఆఫీసరయినా ఎక్కడా అప్పు పుట్టకపోవటం మాత్రం ఎంతో వింతగా కనిపించింది.

ఒకోసారి భర్త మంచితనానికి కోపం కూడా వచ్చేది చంద్రికకి భార్యని ఎంతగా ప్రేమిస్తే మాత్రం ఆమె లోపాలని కూడా ప్రేమించాలా? వాటిని సరిదిద్దటానికి ప్రయత్నించ కూడదూ

"అప్పు చేసి తెచ్చావా చీర? ఎందుకు చేతిలో డబ్బున్నప్పుడే కొంటే బావుండేదిగా" అనేసి ఊరుకోకపోతే అలా అప్పు చేసికొనవలసినంత కొంపలేం అంటుకునిపోయాయి యింకా ముందు అలా తేవటానికి వీలు లేదని గట్టిగా మందలిస్తే తనంత ధైర్యంగా మరోసారి కొనగలిగేదా?

"యింతసామాను ఉందిగా చంద్రా. యింకా ఎందుకు?" అని మెత్తగా అనక పోతే నాతో మాట మాత్రంగా నయినా చెప్పకుండా యిన్ని యిన్‌స్టాల్‌మెంట్స్ ఎందుకు కట్టావు అనికోప్పడకూడదూ!

బీరువాలో మూడు వంతులు తన చీరలు మరోవంతు పాప రెడీమెడ్ ఫ్రాకులు వున్నాయి. యింటి నిండా పర్నిచరు వుంది, అయినా ఏం లాభం? వీటినన్నిటినీ తెగనమ్మినా వీటి అసలు ఖరీదులో ఒక వంతయినా వస్తుందో లేదో!

> **రచయితలకు మనవి**
>
> "జ్యోతి"కి రచనలు పంపే వారు అవి నిరాకరింపబడిన పక్షంలో వాటిని త్రిప్పి పంప గోరితె రచనతోపాటు తగినన్ని స్టాంపులను జతచేసి పంపించాలని మనవి. రచనతోపాటు కాక తరువాత స్టాంపులు పంపవద్దని, అట్టివారికి రచనలు త్రిప్పిపంపడం కష్టసాధ్యమని గుర్తించాలని మా విజ్ఞప్తి.

తను యింతకాలం తెలివి తక్కువగానే ప్రవర్తించింది, ఒక్కపైనా అంటే అదెంత కష్టపడితే వస్తుందో దానివిలువ తెల్సుకోకుండామంచినీళ్ళలా ఖర్చుచేసింది. తన తప్పుని తను ఒప్పుకుంటుంది. కానీ సారధి యింటి ఖర్చులకి మాత్రమే తన చేతికిచ్చి మిగతా అతనే ఏ బ్యాంక్‌లోనో వేసి సొమ్ము గట్టితనం చేసివుంటే ఎంత బావుండేది.

అయినా ఒకరి నగలు ఎరువుతెచ్చుకుని వేసుకున్నంతమాత్రాన మనవి అవుతాయా? ఎవరికున్నవి వాళ్ళే సుకుంటారు. లేని గొప్పలకి తనెందుకు పోవాలి? కమల వదిన యివ్వకుండా వున్నా బావుండేది.

ఎన్నిరోజులని కమల వదినకి ముఖం చూపించకుండా తప్పించుకుని తిరగటం? ఎందుకనో వాళ్ళత్తగారు యింతవరకూ కూతురింటి నుండి తిరిగి రాలేదు కానీ ఆవిడొస్తే యింకేమయినా వుందా? వదినా అన్నయ్యా మంచివాళ్ళు కనుక యింతకాలం అయినా అడగకుండా వున్నారు.

ఎంతకాలం యిలా పైసాపైసాజమ చేస్తే మూడువేల రూపాయలవుతాయి!

సీలాకాశంలో ఎక్కడో కనపడని అంచులని చూడాలని ప్రయత్నిస్తూ పరధ్యానంగా నిలబడిపోయిన చంద్రిక ఉలిక్కిపడింది.

వెనుక నుండి రెండు చేతులూ బిగించి తనవెళ్ళు తిప్పుకున్నాడు సారధి అతని కళ్ళల్లో తొంగి

చూస్తూన్న ఉత్సాహం చిలిఎదనంగమ వింఎి ఆశ్చర్యపోయింది చంద్రిక.

'మీ తమ్ముడి పెళ్ళిట. రాణీగారు యిప్పటినుండి ప్రయాణ సన్నాహాలు ప్రారంభించవచ్చు" కొంటెగానవ్వుతూ అన్నాడు.

ఎంతో సంతోషంతో వివరాలన్నీ అడిగి తెలుసుకున్న చంద్రిక అంత లోనే నిరుత్సాహంగా దిగులుగా చూసింది వాడిపెళ్ళికి ఉత్త చేతులతో ఎలా వెళ్ళను? ఏదన్నా కానుక తీసుకుని వెళ్ళాలి, చార్జీలే బోలెడు అవుతాయి. ఈ పరిస్థితులలో ఆ ఖర్చు కూడా ఎక్కడభరిస్తాం? అమ్మా నాన్న ఏమయినా అనుకోనివ్వండి. ఆ నాటికి నా ఆరోగ్యం బావుండలేదు. రాలేక పోతున్నానని ఉత్తరం ముక్క రాస్తే సరి" తల దివ్పుకుని ఎటోచూస్తున్న భార్య ముఖం ఎత్తిపట్టుకుని జాలిగా చూసాడు, సారధి అప్పటికే కన్నీటితో నిండివున్న ఆ కన్నుల మీద మృదువుగా ముద్దుపెట్టుకున్నాడు.

"నువ్వెంతగా మారి పోయావు చంద్రా?" అర్ధ్రంగా అన్నాడు,


అతనిగుండెల్లో ఒదిగిపోతూ "ఒక చిన్న పొరపాటు, క్షణికమైన వ్యామోహం యింత పెద్ద శిక్షనివేస్తుందను కోలేదు తమ్ముడెంత బాధపడతాడో నేను రాలేదని అయినాసరే నేను వెళ్ళను" కన్నిటిమధ్య నెమ్మదిగా అంది

నువ్వు నన్ను మన్నించాలి చంద్రా నీతో ఒక అబద్ధం చెప్పాను మృదువుగా అన్నాడు.

విస్మయంగాకనురెప్పలెత్తి చూసింది చంద్రిక.

"నువ్వెలాంటిశిక్షవేసినా సరే నేను మాత్రం నీకో అందమైన కానుక తెచ్చాను." చంద్రికని వదిలి టేబిల్ మీద పెట్టిన చిన్నకేస్ తీసియిచ్చుటగా వున్న నెక్లెస్ తీసి శంఖుర్లా వున్న ఆమె మెడకి పెట్టాడు.

ఏదో ఇంద్రజాలం చూస్తున్నట్టుగా నిలబడిపోయిన చంద్రిక బాధగా

DZ 613 CR TG

చూసేంది "యిప్పుడు ఏ నంభైరూపా యలో తగలేసి ఈ ఇమిటేషను నెక్లెస్ తెచ్చారు. అవునా? ఆఫీసరుగారి భార్యని మెడలో ఏమీలేకుండా పెళ్ళికి ఏలా వెళ్ళను, అంటానని తీసుకుని వచ్చారు కదూ! యింత మంచి భర్తనిచ్చి భగవంతుడు నన్ను పరీక్ష చేస్తున్నాడు, ఆ మూడువేల నెక్లెస్ పోగొట్టి సిగ్గులేక ఏ ముఖం పెట్టుకుని ఈ నెక్లెస్ పెట్టుకోను? నాకు అక్కర్లేదు. యిది తిరిగియిచ్చేయండి లేదు అవతల పారేయండి. నేను మాత్రం పెట్టుకోను" విసురుగా తీసివేయబోతున్న చంద్రికను ఆపి జేబులోనుండి బిల్లుతీసి చూపించాడు.

మతిపోయిన దానిలా నాలుగు అంకెల ప్రక్కనున్న రెండు సున్నాలు చూస్తూ వుండిపోయిన భార్యని దగ్గరికి తీసుకుంటూ నిదానంగా చెప్పాడు.

"ఆ నెక్లెస్ పోలేదు చంద్రా. ఆ రాత్రి టాక్సీలో అలసిపోయి వెనక్కి చేరగిలబడి కునుకుపాట్లు పడుతున్నావు నువ్వు. నెక్లెస్ హుక్ జారి నీవొడిలోపడింది. సరదాగా కొద్దిసేపు ఏడిపించాలని గప్ చిప్‌గా తీసుకుని జేబులో వేసుకున్నాను. ఆ రోజు వుదయమే 'గైదిమపాసా' వ్రాసిన కథ "దినెక్లెస్"చదివాను. సడన్‌గాఆక్షణంలో నాకు అయిడియా వచ్చింది.

ప్రతినెలా జీతం అందుకోగానే అప్పులు తీర్చవలసి వస్తోందియిన్‌స్టాల్ మెంట్స్‌కే మిగిలినది సరిపోతుంది. తర్వాత వెళ్ళిన పదిరోజులకే రూపాయి కోసం వెదుక్కోవలసి వస్తోంది. నీకు ఎంతగా చెప్పినా నువ్వు అర్థం చేసుకోవటం లేదు. తిట్టడం దండించడం నాకు చేతకాదు. అందుకనే చిన్నఅబద్ధంఆడాను

"ది నెక్లెస్" అనే కథలో స్నేహితురాలి డైమండ్ నెక్లెస్ ఎరువు తెచ్చుకుని అదికాస్తా పోగొట్టుకుని వున్న కొద్దిపాటి ఆస్తినిఅమ్మి చాలకపోతే అల్లా వడ్డీలకి ప్రామిసరీనోట్లువ్రాసి అప్పులు చేసి నానా అవస్థలు పడి ఇటువంటిదే మరో నెక్లెస్ కొని యిస్తారు. ఈ పది సంవత్సరాల తరువాత ఆ స్నేహితురాలు తనని గుర్తుపట్టలేక యింత మార్పుకి కారణం ఏమిటని అడుగుతుంది. ఈ పది సంవత్సరాలుగా భార్యాభర్తలిద్దరూ ఎన్ని కష్టనష్టాలకి ఓర్చి ఆ అప్పులుతీర్చింది. ఎంత బాధపడింది చెబుతూంది కథానాయకి. అది యిమిటేషన్ నెక్లెస్ మాత్రమేనని ఎంతో ఆశ్చర్యపోతూ చెబుతుంది. ఆ స్నేహితురాలు.


"నువ్వు పడుతున్న బాధ చూసి చాలా సార్లు నీకు నిజం చెప్పేద్దామని పించింది. ఎంతో కష్టంమీద నిగ్రహించుకున్నాను యింతకాలం. నీకు

అనుభవపూర్వకంగా చాలా విషయాలు తెలిపేవుంటాయి ఈ పాటికి యిన్ని రోజులు నీవు పడ్డ కష్టానికి ప్రతిఫలంగా నా అబద్ధానికి పరిహారంగా ఈ కానుక"

అంతవరకూ ఏదో కథ వింటున్న దానిలా వుండిపోయిన చంద్రిక కళ్ళు పెద్దవి చేసుకుని నిజమా?" అన్నట్టు చూసింది మరుక్షణమే ఆ కళ్ళల్లో అంతులేని కోపం అలుక దాచాలన్నా దాగని ఆనందం తొంగిచూశాయి

"చంద్రామరివా కానుక?' అల్లరిగా నవ్వుతూ చెంప చూపిస్తున్న సారథిని అలవోకగా చూసిహాయిగా నవ్వుకుంది చంద్రిక.

●●●


డిస్ట్రిబ్యూటర్స్ ఆంధ్రప్రదేశ్ (తెలంగాణాతో కలుపుకొని) మరియు ఒరిస్సాలకు

ప్రగతి ఏజన్సీస్

పో. బా. నం 177, పులిపాటివారివీధి విజయవాడ 1